# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 23-08-2025 పేజీలు : 10




2

## నీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

# అగ్ని ప్రమాదాల నివారణకు..

వరంగల్, ఆగస్టు 23: అగ్ని ప్రమాదాల నియంత్రణ చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి సూచనల మేరకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతీ శుక్రవారం 'ఫైర్ అవేర్‌నెస్' పేరిట సదస్సులను నిర్వహిస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం నియంత్రణతోపాటు ప్రమాదాలు జరగకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా వందకుపైగా అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రమాదం జరిగిన తరువాత చర్యలకంటే ముందుగా జాగ్రత్తపడడం ముఖ్యమనే నినాదంతో కార్యక్రమాలను చేపడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రతీ ఏడాది చిన్నాపెద్ద కలిపి 300 నుంచి 350 వరకు అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో 2 కోట్ల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లుతోంది. మరో 20 నుంచి 30 కోట్ల ఆస్థులను అగ్నిమాపకశాఖ సిబ్బంది కాపాడుతున్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు పెట్రోల్‌బంకులు, గ్యాస్ గోదాములు, సూపర్‌మార్కెట్‌లు, మాల్‌లు, అపార్ట్‌మెంట్‌లు, థియేటర్లు, రైస్‌మిల్లులు, పరిశ్రమల్లో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు.



- 'ఫైర్ అవేర్‌నెస్' పేరిట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
- ప్రతీ శుక్రవారం నిర్వహణ
- విద్యాసంస్థలు, ఆస్పత్రులు, థియేటర్లు, పెట్రోల్‌బంకుల్లో డెమోలు
- విద్యార్థులకు శిక్షణ తరగతులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):

హన్మకొండ జిల్లా డిసిసి భవన్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో హన్మకొండ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), జనహిత పాదయాత్ర ఇంచార్జ్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ...

మిగతా 7లో...

## ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జనహిత

- పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలి
- ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో ఎంపీలు, మంత్రులు లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యేలు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లనిస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23ః

భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

మిగతా 6లో...

## సురవరం మృతి సిపిఐకి తీరనిలోటు




**తొర్రూరు, ఆగస్ట్ 23 ( ప్రజా జ్యోతి ):**
సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడాడని వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించాడ ని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 23:**
నీటి కోసం వెళ్లి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన లక్ష్మీరాజ్యం (50)వృత్తిరీత్యా వ్యవసాయ కూలీ నీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు.నిన్న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి నుండి పొలానికి వెళ్తాను అని చెప్పి బయలుదేరారు,అయితే రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు వెతకడం ప్రారంభించారు.ఈ రోజు ఉదయం గ్రామానికి చెందిన ఎంగల నరసయ్య తెలిపిన సమాచారం మేరకు “నిన్న సాయంత్రం లక్ష్మీరాజ్యం నన్ను కలిశారు, ఆయన ‘మంచినీళ్లు తాగడానికి వెళ్తున్నాను’ అని చెప్పారు” అని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు గ్రామంలోని బావుల వద్ద వెతికినప్పుడు,కూనూరు చక్రపాణి వ్యవసాయ బావి వద్ద లక్ష్మీరాజ్యం చెప్పులు తేలియాడుతూ కనిపించాయి.అనుమానం రావడంతో బావిలోకి దిగి వెతకగా, అందులో ఆయన మృతదేహం కనబడినది.మృతుడు తన పొలం దగ్గరికి పనికి వెళ్లి,మంచినీళ్లు తాగడానికి చక్రపాణి వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయినట్లు,మృతుడి భార్య కుంట్ల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కె. రాజేష్ కేసు నమోదు చేశారు.



## కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ, ఆగస్టు 23:**
భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో భక్తుల కష్టాలను తీర్చి, కోరిన వరాలను ప్రసాదించే కొంగు బంగారంగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర నారాయణ రావు పరిశీలించారు.ఆలయ గర్భగుడితో పాటు ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సదరు గుత్తేదారు,కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు.అన్ని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు.అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ఎర్రవెల్లి ప్రదీప్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కొండేటి శ్రీధర్.

**వర్ధన్నపేట ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి వరంగల్ జిల్లా పాలకవర్గ సభ్యుల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ. మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ .వారితో వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు,సిద్ధం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వర్ధన్నపేట ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట నియోజక వర్గం , వర్ధన్నపేట మండల కేంద్రంలో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాయిబాబా గారిని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజీరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎలికట్టే చిన్న రాజు గార్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు



తెలుపడం జరిగింది.

## జాతీయ విప్లవోద్యమ నేత, మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సుధాకర్ రెడ్డి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ఆధ్వర్యంలో నివాళులు

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికి, పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఈరోజు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపంగా వారి చిత్రపటానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ,దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించి జాతీయ విప్లవోద్యమ నేతగా, మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ కార్మిక నేతగా, విరోచిత విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సురవరం సుధాకర్ రెడ్డి గారు 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా, జాతీయ కార్యదర్శిగా పనిచేశారని తదుపరి అఖిల భారత యువజన సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా



పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని, 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన మంచి వక్తగా పేరొంది ఆ పదవులకు వన్నెతెచ్చారని, నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా చేయడంలో అయన ఎనలేని కృషి చేశారని, ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొన్న గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు గానే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. ప్రపంచ కార్మిక నాయకుడిగా పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆలోచిస్తూ స్థానికంగా ఉద్యమించండి అని ఉద్బోదించిన విప్లవోద్యమ నేత అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డి ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం , సిపిఐ మండల కార్యదర్శి అయిత యాకుబ్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత , సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి పిట్టల సతీష్ పవన్ కుండే రాజు, గౌరబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై తహాశీల్దార్ కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

**వెంకటాపురం,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యంకానీ ఆరు గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు.శనివారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై స్థానిక తహాశీల్దార్ వేణుగోపాలకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి పట్టింపు లేదని అన్నారు.గ్రామపంచాయితీలలో సర్పంచులు లేక నిధులు రాక పంచాయతీ సెక్రటరీలపై పని భారం పెరిగి సమస్యలు చెప్పినా పట్టించుకోని విధంగా తయారయ్యారని అన్నారు.మండలంలో నెలకొన్న సమస్యలను భారతీయ జనతా పార్టీ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామెళ్ల రాజశేఖర్,గునురి రమణ,పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి,జల్లిగంపల లక్ష్మీపతి,తుమ్మ సర్వేశ్వరరావు,భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్,మండల సెక్రటరీ నోముల శ్రీ కిషన్,సహాయ కార్యదర్శి కోగిల శ్రీను,గగ్గూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ప్యూపుల్ లీడర్ ఎలక్షన్ లో విజయడంకా మోగించిన పెరబోయిన శ్రేయన్ష్ యాదవ్

## -మొత్తం ఓట్లు 430 శ్రేయాన్స్ కు వచ్చిన ఓట్లు 249(31 ఓట్లతో గెలిచిన శ్రేయన్ష్)



**సంగెం,ఆగస్టు23(ప్రజాజ్యోతి):** బాలాజీ ఇంటిగ్రెటెడ్ టీచింగ్ స్కూల్ బిట్స్(నర్సంపేట)స్కూల్ ప్యూపుల్ లీడర్ ఎలక్షన్ లో పెరబోయిన శ్రేయన్ష్ విజయం సాదించడని స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.ఈ సందర్బంగా శ్రేయన్స్ తల్లిదండ్రులను అభినందించారు.శనివారం రోజున వెలువడిన ఫలితాలలో భాగంగా పేరబోయిన శ్రేయాన్ష్ స్కూల్ ప్యూపుల్ లీడర్ గా ఎన్నిక అవడం చాలా ఆనందంగా ఉందని శ్రేయన్స్ తండ్రి పెరబోయిన కుమారస్వామీ అనందం వ్యక్తం చేశారు.పాఠశాల అనుకున్నట్లుగానే ఒక విద్యార్థి సమగ్ర అభివృద్ధిలో లక్ష్యంగా విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో భాగంగా..ఒక స్కూల్ తీసుకున్నటువంటి చర్యలు చాలా బాగున్నాయని స్కూల్ ప్రిన్సిపాల్ ని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ రోజుల్లో ఒక విద్యార్థి జీవితంలో ఎదగాలంటే విద్యతో పాటు సమగ్ర అభివృద్ధి విద్యార్థికి ఉన్నప్పుడే విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతారని ఒక ఉన్నత ఆశయాలు కలిగి ఎంతో మంది విద్యార్థులను భవిష్యత్తులకు బంగారు బాటలు వేస్తున్న మీ యొక్క కృషి పట్టుదల.. వారు జీవిత లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత వారి కళ్ళలో ఆనందం ఈరోజు మీరు తీసుకున్న చర్యలు వారి జీవిత బంగారు భవిష్యత్తుకు బాటలుగా మారుతాయని పాఠశాల స్టాఫ్ కు ఎన్నికల అధికారికి అందరికీ శ్రేయన్స్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసిన నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం నాయకులు



**వరంగల్ సిటీ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో శనివారం నగరానికి విచ్చేసిన దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యాంగ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈక్రింది దివ్యాంగుల సమస్యల గూర్చి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1) 2016 దివ్యాంగుల చట్టం ప్రకారము ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు 5 శాతం కేటాయించాలి. దీనిలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైన్ షాప్ టెండర్లలో కూడా దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 2) రాబోయే సెప్టెంబర్ 5 టీచర్స్ డే సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో పనిచేసే దివ్యాంగ ఉపాధ్యాయులలో ఉత్తమమైన వారిని గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని కోరారు. 3) టెంపరరీ సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ చేసుకున్న తర్వాత చాలామందికి పింఛన్ ఆగిపోవడం జరిగింది. సదరం రెన్యువల్ అయిన వెంటనే పింఛను యధావిధిగా ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వము హామీ ఇచ్చిన మేరకు దివ్యాంగుల పెన్షన్ వెంటనే 6000 లకు పెంచాలని విన్నవించారు. 4) దివ్యాంగులు అంటే శరీరంలో లోపం మాత్రమే కానీ మేము వేసే ఓటులో ఎటువంటి లోపం లేదు అని గుర్తించి దివ్యాంగుల ఓటు బ్యాంకు ను పరిగణలోకి తీసుకొని దివ్యాంగులకు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 5) తెలంగాణలోని ప్రతి జిల్లాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని, దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే మోటరైజ్డ్ వెహికల్స్ ను జీవితంలో ఒకేసారి కాకుండా ఒకసారి తీసుకున్న తర్వాత మళ్లీ 10 సంవత్సరాల తర్వాత మళ్లీ తీసుకోవడానికి అవకాశం కల్పించాలని మనవి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై మంత్రి అడ్డూరి లక్ష్మణ్ స్పందించి త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యాంగ నాయకులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు చదలవాడ లక్ష్మీనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, స్రవంతి,స్వరూప,శివ మొదలగు దివ్యాంగులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

## మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్




**తొర్రూరు, ఆగస్ట్ 23 ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు మొత్తం పది స్టాల్స్ లో పది రకాల ఫుడ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు ఈ యొక్క స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు ఈ సందర్భంగా సుమారు 7500 రూపాయల విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250 మంది మహిళా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ ఆఫీసర్లు ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారం రోజున మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 730 మంది విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనిలో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ ఎస్ పి ఎల్ పదవి కోసం ఆరుగురు విద్యార్థులు పోటీలో నిలువగా పదవ తరగతి విద్యార్థి ఎస్. అర్జిత్ తను సమీప అభ్యర్థి చందు పై 74 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించాడు. అలాగే అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ ఏఎస్ పిఎల్ విభాగంలో ఆరుగురు విద్యార్థినిలు పోటీలో నిలువగా పదవ తరగతి విద్యార్థిని వి.అస్మిత తన సమీప విద్యార్థిని ఉమామహేశ్వరి పై 90 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు.అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ పాల్గొని విజేతలను అభినందించారు. వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు అనేది తమ బాధ్యతగా భావించి దేశాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని అవకాశం వస్తే మీరు కూడా భవిష్యత్తులో రాజకీయాలలోకి రావాలని అవినీతి వ్యవస్థను మార్చి స్వార్ధ రాజకీయాల నాయకులకు స్వస్తి పలికి మంచి సుపరిపాలన అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్నాకు తరలిన టిపిటిఎఫ్ నాయకులు

**వరంగల్ సిటీ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు యు.ఎస్.పి.సి రాష్ట్ర శాఖ అనేక మార్లు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసింది. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో శనివారం టిఎస్పిసి రాష్ట్ర శాఖ హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వరంగల్ జిల్లా నుండి టిపిటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊటుకూరి అశోక్, ఈదుల వీరస్వామి, జిల్లా భాద్యులు బి పూర్ణ చందర్, ఏం వెంకటేశ్వర్లు, కే ఉమేష్, మండల భాద్యులు పి మల్లిఖార్జున్, ఎం శ్రీనివాస్, ఏం సతీష్, పి కొమురయ్య మరియు 50 మంది యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

**చెన్నారావుపేట ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** అక్కల్ చెడ గ్రామం కట్టయ్య పెల్లి లో ఆకస్మికంగా ట్రాక్టర్ ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మంకు శశిరేఖ మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుమారులు మల్లా రెడ్డి కర్నాకర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి లను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ వట్టే శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బాధవత్ పెద్ద వీరు వీరు నాయక్ బాలు నాయక్ బొంత సురేష్



జయేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాలోత్ బీమా భూక్య ఊమ్లా పుల్లా రెడ్డి ఆకుల అశోక్ తేజవత్ శివ అశోక్ జిడ్డి బాబు ఇస్లావత్ భద్రు తేజవత్ రాజు లావుడ్యా స్వామి భూక్య కుమార్ రాజు శివ ప్రవీణ్ లావుడ్యా రమేష్ మూడు వెంకన్న దాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సఖి/ వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**బాలికలు గృహ హింస,లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన కలిగి ఉండాలి**

**సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ జి.శోభారాణి**

**మహిళలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత:హెచ్ఎం జయ**

**చెన్నారావుపేట ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి):** మహిళా శిశు సంక్షేమ శాఖ వారి సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గృహహింస, లైంగిక వేధింపులు, మహిళలు పిల్లల అక్రమ రవాణా అత్యాచారాలు, యాసిడ్ దాడులు , జీవన నైపుణ్యాలు వంటి అంశాలపై హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళల రక్షణ, హక్కులు, చట్టపరమైన సదుపాయాలు మరియు ప్రభుత్వంచే అందజేయబడుతున్న సేవల గురించి ప్రజలకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ జి.శోభారాణి వివరించారు.సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా గృహ హింస, లైంగిక వేధింపులు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మానసిక వేధింపులు వంటి సమస్యలకు ఒకే కేంద్రంలో చట్టపరమైన, వైద్య, కౌన్సెలింగ్ మరియు పోలీసు సహాయం అందుతుందని శోభారాణి తెలియజేశారు. "మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎప్పుడూ వెనుకాడక సఖి సెంటర్‌ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 181 హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు" అని శోభారాణి తెలిపారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమని, తల్లిదండ్రులు తేడా చూపవద్దని కోరారు. బాలికలు తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై ఉపాధ్యాయులతో చర్చించాలని, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని,



బాలికల మహిళల రక్షణ కోసం ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. బాధిత మహిళలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జయ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ ఎం. తిరుమల, ఉపాధ్యాయులు సునీత శశిధర్ సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి ,జి.సుందర్, కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు అక్రమాలపై విచారణ చేపట్టి

**తనకు న్యాయం చేయాలని దళిత వృద్ధురాలు బస్టాండ్ లో నిరసన**

**నల్లబెల్లి ఆగస్టు 23( ప్రజా జ్యోతి ):** ఎక్సైజ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తన కొడుకు అక్రమాలపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని దళిత వృద్ధురాలు బస్టాండులో నిరసన కార్యక్రమం చేపట్టిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు. మహబూబాబాద్ జిల్లా గూడూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న లద్దునూరి యుగేందర్‌పై అతని తల్లి లద్దునూరి సూరమ్మ(70) ఆరోపణలు చేసింది యుగేందర్, తన భార్య పరిపూర్ణతో కలిసి పెన్షన్ పేరుతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆమె విమర్శించింది ఈ సందర్భంగా సూరమ్మ బస్టాండ్‌లో నిరసన చేపట్టిందితన హక్కులను కాపాడి న్యాయం చేయాలని జిల్లా



కలెక్టర్‌ను కోరింది దళిత వృద్ధురాలిగా తాను అన్యాయానికి గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.

# విద్యార్థులు ఎన్.సి.సి కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**- సీకేఎం కళాశాల ప్రిన్సిపల్ డా. ధర్మారెడ్డి**

**వరంగల్ సిటీ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** డిగ్రీ విద్యార్థులు ఎన్సీసీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని నగరంలోని సికేఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి అన్నారు. శనివారం కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో 2024-25 ఎన్సిసి ప్రవేశాల నిర్వహణలో దాదాపు 105 మంది వరకు సెలక్షన్ లో పాల్గొన్నారు. విద్యార్థులకు మొదట ఎత్తు, బరువు, రన్నింగ్, సెట్ అప్స్, పుష్ అప్స్, మెడికల్ ఎగ్జామ్ నకు సంబంధించినవి మరియు రాత పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్సిసిలో చేరడం వలన దేశభక్తి, క్రమశిక్షణతో పాటు ఎన్సిసి బి మరియు సి సర్టిఫికెట్స్, భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు సంబంధించినటువంటి ఉద్యోగాలకు, ఉన్నత చదువులు చదువుకునే వారికి ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అందుచే విద్యార్థులు ఎన్సిసిలో చేరి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎన్సిసి సర్టిఫికెట్స్ ద్వారా భారత ఆర్మీలో చేరి దేశ సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. పోటీ పరీక్షల్లో సైతం ప్రత్యేక రిజర్వేషన్ కలిగి ఉంటారని తెలిపారు. ఎన్సిసి లో ఎంపికైనటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఎస్ఎస్ రామదురై, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ జైపాల్ రెడ్డి, మమత, సుమన్, సూపరిండెంట్ శ్రీనివాస్, శేషనారాయణ, కమలాకర్, సీనియర్ క్యాడేట్స్ తాజుద్దీన్, టోనీ, ప్రణయ్, నందిని, తేజోమయి, అక్షయ, హస్మ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రావణ చివరి శనివారం వేడుకలు.

**-ప్రతి అమావాస్య అన్న వితరణ గొప్పది. -హనుమాన్ విగ్రహానికి చందనం**

**-రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.**

**రఘునాథపల్లి. ఆగస్టు 23( ప్రజాజ్యోతి):** శ్రావణమాసం చివరి శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు ప్రత్యేక అర్చనలు ఏర్పాటు చేశారు. అమావాస్య పురస్కరించుకొని ప్రతి నెల కూరెళ్ల రంగయ్య వెంకటమ్మ ల స్మారకార్థం వారి కుమారుడు ఆలయం కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్న వితరణ ఏర్పాటు చేశారు. రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నం వడ్డించారు.అనంతరం సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ప్రజలకు అన్నదానం మహా పుణ్యమని ఆయన అన్నారు.ప్రతి నెల ఈ ఆలయంలోఅన్నదానంచేయడంఅభినందనీయమనిఅన్నారు.హనుమాన్‌విగ్రహానికిచెందనంశ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలోని ఆంజనేయస్వామికి ఉదయం మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేసి హనుమాన్ విగ్రహానికి చెందనం సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ.అమావాస్య పురస్కరించుకొని అన్నప్రసాదం ఏర్పాటు చేయడం పుణ్యఫలాన్ని పొందుతారని అన్నారు. పితృదేవతలకు సంతృప్తి సమాజంలో భక్తి భావం పెంపొందించే విధంగా కార్యక్రమాలు ప్రతి నెల అమావాస్య రోజున అన్న వితరణ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారవేత్త కూరెళ్లి వేద కుమార్ గుప్తా, వినయ్ కుమార్ గుప్తా,సీనియర్ పాత్రికేయులు చింతకింది కృష్ణమూర్తి, కందుల అనిల్ కుమార్, లెగిసెట్టి లింగయ్య, సాయి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, గందే శ్రవణ్ మంజుల, మాల యాకయ్య, డాక్టర్ శ్రీనివాస్ మహిళా భక్తుల తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్ర ను విజయవంతం చేయాలి. ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట ఆగస్టు 23(ప్రజా జ్యోతి):** జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకుఎమ్మెల్యేకేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గం లో ఈ నెల ఆగష్టు 25వ తేదీనా ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరియు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల జనహిత పాదయాత్ర పై శని వారం క్షేత్ర స్థాయి లో జనహిత పాదయాత్ర ఇంచార్జిలు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పులి అనిల్, జూలూరి ధనలక్ష్మి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, నమిండ్ల శ్రీనివాస్, బొంతు రామ్మోహన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీను బాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్, మెత్కూరి ధర్మారావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ లతో కలిసి ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు.అనంతరం ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరియు టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల పర్యటన లో భాగంగా చేపట్టనున్న జనహిత పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, జనహిత



పాదయాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, తో మండల, టౌన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాలుగోన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**టేకుమట్ల ఆగస్టు 23 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని ఆశిరెడ్డిపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎలుకటి సదానందం తండ్రి ఎలుకటి పోషలు మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి అంతిమ యాత్రలో పాలుగొని పాడే మోసిన ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ. వారి వెంట జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్,రామ్ రాంచందర్,రేణుకుంట్ల సంపత్,మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్,అంబాల రమేష్ మాదిగ, తదితరులు పాలుగోన్నారు.



## ఉత్తమ ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన భూపాలపల్లి ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఆగస్టు 23:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు పొందిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పాలకుర్తి మధు ను భూపాలపల్లి ఎమ్మెల్యే గంఢ సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శాలువాలతో



సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మధు మాట్లాడుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్కూల్ కు మౌలిక వసతులు కల్పిస్తాం

**- ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు - కలెక్టర్ పింకేష్ కుమార్**

**రఘునాథపల్లి, ఆగస్టు 23( ప్రజాజ్యోతి ) :** రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్ గ్రామాన్ని సందర్శించి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మౌలిక వసతుల ను సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జనగామ జిల్లా అదనపు



కలెక్టర్ తుంకేష్ కుమార్ పర్యవేక్షించారు.త్రాగునీటి కొరకు బోరు మరమ్మత్తులు చేపట్టాలని అవసరమైతే కొత్త బోరు ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు.పాఠశాల ఆవరణను చదును చేయించాలని క్రీడలకు వినియోగించాలన్నారు విద్యార్థుల కు వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాల గదులను సందర్శించి పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ లను వినూత్నంగా ఆకర్షణీయంగా ఉండే విధంగా చేపట్టాలన్నారు.అదే గ్రామంలోని ఎం.పి.పి. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ గదులను సందర్శించి అదనంగా రెండు గదులు ఏర్పాటుకు చర్య తీసుకోవాలని, మరుగుదొడ్ల నిర్మాణం, చేతులు కడుక్కునేందుకు వాషింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలోని గోడలపై అందమైన బొమ్మలు పెయింటింగ్ వేయించాలని పిల్లలకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా ఉండాలని సూచించారు.అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అవుట్ పేషెంట్ వార్డును సందర్శించి పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు పారిశుధ్యం చేపట్టాలని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు ఎంపీడీఓ శ్రీనివాస్, ఎడి మూర్తి, నాగరాజు, రఘునాథపల్లి ఎంఈఓ రఘునందన్ రెడ్డి, ఖిలాషపూర్ హెచ్ఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**నెక్కొండ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** తమతో కలిసి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించిన తోటి మిత్రుడు అకాల మరణం చెందగా తన కుటుంబానికి అండగా నడిచారు 2010 బ్యాచ్ కానిస్టేబుల్ మిత్రులు. నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాలతో హరిప్రకాష్ 2017 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం నరసింహులపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల హరిప్రకాష్ అకాల మరణం చెందారు. కాగా తన 2010 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళ్ళు అందరూ కలిసి శనివారం హరిప్రకాష్ కుటుంబానికి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రూ.1లక్ష 15 వేల రూపాయలు హరిప్రకాష్ భార్య పిల్లలకు అందజేశారు. హరి ప్రకాష్ మరణం బాధాకరమని, భవిష్యత్తులో అతని కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో హరిప్రకాష్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**కాళేశ్వరం ఆగస్టు 23, ప్రజాజ్యోతి:** మహాదేవపూర్ మండలం అన్నారం



గ్రామం లో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన రత్న మల్లక్క ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. వెంటనే గ్రామస్తులు ఫైర్ డిపార్ట్మెంట్ కు ఫోన్ చేయగా వారు వచ్చేవరకు ఇల్లు దగ్ధమైందని, ఇంటిలో ఉన్న యాభై వేల రూపాయల నగదు తో పాటు నిత్యవసర వస్తువులు దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. అధికారులు స్పందించి వెంటనే తనను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

**కరస్పాండెంట్ భానుచందర్**

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఆగస్టు 23:** భూపాలపల్లి పట్టణంలోని పైన్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటి పరిరక్షణ బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటి మన దేశాన్ని హరితహారం గా మార్చాలన్నారు .ఈ కార్యక్రమంలో గ్రీన్ డే వేడుకల నిర్వహించారు. ఇందులో విద్యార్థులు గ్రీన్ కలర్ దుస్తులతో అందరిని ఆకట్టుకున్నారు అనంతరం ఉపన్యాస పోటీలు, పాటలు ,డాన్సులు వివిధ కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవంతి ,ఇన్చార్జి రాజేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నానో డిఏపి. నానో యూరియా ప్లస్ ల వాడకాన్ని రైతులు ప్రోత్సహించాలి

**జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ పి.సారంగం**

**నల్లబెల్లి ఆగస్టు 23( ప్రజా జ్యోతి ):** రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో డిఏపి నానో యూరియా ప్లస్ ను రైతులు అలవాటు చేసుకోవాలని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ పి. సారంగం. సూచించారు నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామంలో ఏరువాక సాగు-బడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రజిత బన్న. ఆధ్వర్యంలో నిర్వహించారు జాతీయ ఆహార భద్రతా మిషన్ కన్సల్టెంట్ పి. సారంగం రైతుల క్షేత్రాలు సందర్శించి వరి, ప్రత్తి, మిరప, మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు అధిక వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో డిఏపీ, నానో యూరియా ప్లస్ వాడకాన్ని రైతులు ప్రోత్సహించాలన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినూష తో పాటు రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలి

**కేంద్ర ప్రభుత్వ పథకాలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23:** పేద ప్రజలకు ఎంతో మేలు చేసే కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా కొనసాగిందని ప్రస్తుత ప్రభుత్వం అదే బాటలో నడుస్తుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉండే మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం వల్ల గర్భిణీ స్త్రీలకు రెండు విడతల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా సుమారు 5000 రూపాయలు వారికి అందించే అవకాశం ఉంటుందని నవీన్ రావు అన్నారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల 12 సంవత్సరాల పాటు నిరుపేద కుటుంబాల మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లనిస్తాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23:** భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చిపచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు.మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దొంగే, దొంగ దొంగ అన్న చందంగా ఉందన్నారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శని అమావాస్య సందర్భంగా గ్రామదేవతలకు పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, ప్రభాకర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారం మండల ప్రత్యేక నోడల్ అధికారి గా రాజ్ కుమార్ జాదవ్.

**బయ్యారం,,ఆగస్టు 23. ప్రజా జ్యోతిః**జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు పంజా విసురుతుండటంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.జిల్లాలోని బయ్యారం, ముల్కనూర్,గార్ల,గంగారం,గంధంపల్లి, కొత్తగూడా,గూడూరు,అయోధ్యపురం, కోమట్లగూడెం,తీగలవేణి ఆసుపత్రుల పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య మిషన్,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలుకు,ఈ వర్షాభావ పరిస్థితుల్లో విష జ్వరాలు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశీలన తీసుకోవలసిన జాగ్రత్తలలో భాగంగానే వ్యాధుల నివారణ చర్యలకు సంబంధిత అంశాల పర్యవేక్షణ కొరకు నోడల్ అధికారిగా సీనియర్ డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ని నియమించారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ గిరిజన ప్రాంత ప్రజలకు, సీజనల్ వ్యాధులు రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా వైద్యులు సిద్ధంగా ఉండాలన్నారు.



# ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహాముత్తారం,ఆగస్టు 23, ప్రజాజ్యోతిః** మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వార్త రిపోర్టర్ కందెల రామచంద్రమును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, మండల సెక్రెటరీ మోత్కూరి రవి గ్రామ శాఖ అధ్యక్షులు లింగమల్ల రాజయ్య టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్ పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరాజం సీనియర్ నాయకులు నూకల రవి ఇంతియాజ్ బేగ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జయశంకర్ జిల్లా విద్యార్థులు ఎంపిక




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 23.** ఈనెల 27 నుండి 31 తేదీలలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ విద్యార్థులు ఎంపికైనట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత జులై నెలలో మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జిల్లా కిక్ బాక్సర్స్ ఎం విధ్విన్, బి లవన్ కుమార్, కె కౌశిక్, బి ఆరాధ్య, టి హరిణి, ఎం విధిష దేవి, ఎస్ సంజన శ్రీ, కె హరిణి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు 7 నుండి 12 వయసు చిల్డ్రన్స్, ఎంగెస్ట్ కేటగిరిలో పాయింట్ ఫైటింగ్, లైట్ కాంటాక్ట్ ఫైటింగ్, మ్యూజికల్ ఫార్మ్స్, హార్డ్ స్టైల్, క్రియేటివ్ ఫామ్, క్రియేటివ్ వెపన్ విభాగాలలో పోటీలో పాల్గొంటారని ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## గణపురం లో ఇంటింటికి మొక్కల పంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23:**
గణపురం మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీ నుండి పెంచిన మొక్కలను పంపించేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజేందర్ మాట్లాడుతూ నర్సరీలో పెంచిన పూల మొక్కలు. పండ్ల మొక్కలు ఇంటింటికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కలు ఇండ్లలో నాటుకొని కాపాడుకోవాలన్నారు.చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెట్లు పెంచడం వల్ల వర్షాలు సంవృద్ధిగా పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి. తదితరులు పాల్గొన్నారు.

## డా. కాళీ ప్రసాద్ రావుపరామర్శలుజి





**పరకాల, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):**
పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రాయపర్తి, పులిగిల్ల ,వరికోల్ గ్రామాలలో అశోక్ గౌడ్, మాదారపు సదానందం భయ్యా తిరుపతి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోగుల రాజిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేనా రవీందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరపు సుధీర్, మండల కార్యదర్శులు అల్లం వజ్రం, ఆకునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రదీప్ రావును సన్మానించిన డాక్టర్ పెసరు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):**
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావును కలిసి శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ,కాగితాల సాయికుమార్, బత్తుల సుమంత్, తదితరులు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**-యూరియా లేక రైతుల ఇబ్బందులు- సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి**

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 23:**
రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండలంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం వారి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు యూరియా అందించలేని దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వారి వెంట మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ గౌడ్, వాజిద్, తదితరులు ఉన్నారు.

# చండీ యాగం చేసిన తిరుపతి రెడ్డి దంపతులు

**పరకాల, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణంలోని ప్రముఖ శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస చివరి రోజు ఆలయ అర్చకుడు సంపత్ శర్మ ఆధ్వర్యంలో మహా చండీ యాగాన్ని చేసిన పరకాల తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీటీసీ, 15వ మాజీ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి దంపతులు. ఉదయం కుంకుమేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించిన అనంతరం 6 గంటల నుండి చండీ యాగం ప్రారంభించి మధ్యాహ్న సమయానికి ఆలయ అర్చకుల సమక్షంలో పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు సుజాత సాయి



తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ యాగంలో పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జనహిత

**పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలి**

**ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో ఎంపీలు, మంత్రులు లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యేలు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):**
హన్మకొండ జిల్లా డిసిసి భవన్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో హన్మకొండ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి %ఉ% ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), జనహిత పాదయాత్ర ఇంచార్జ్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షుడు %ఉ% జిల్లా పార్లమెంట్ ఇంచార్జి సత్యనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు మామిడాల యశ్విని రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఐత ప్రకాష్ రెడ్డి, పైడాకుల అశోక్ లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో కి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. వర్ధన్నపేట శాసన సభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు. ఈనెల 25 న సాయంత్రం 04.00 గంటలకు, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ నిర్వహించడం జరుగుతుందని, ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనహిత పాదయాత్ర , శ్రమదానం ఇంచార్జ్ జూలూరి ధన లక్ష్మి, పులి అనిల్, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్.



**పరకాల, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బయ్య రాజేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసుదన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ దూమాల శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

**హసన్ పర్తి, ఆగస్టు-23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలు శనివారం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కోసం క్రీడలు ముఖ్యమని, టేబుల్ టెన్నిస్ ఆటలో సాంకేతిక నైపుణ్యం అవసరమని చెప్పారు.జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో అండర్%-%11, 13, 15, 17, 19 విభాగాల బాల%-%బాలికలతో పాటు మహిళలు, పురుషుల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు 150 మందికి పైగా క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీ పడనున్నారు.ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు అకారపు హరీష్ అధ్యక్షత వహించగా, సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు డా. జై సింగ్ అజ్మీరా, కె. సునీల్ కుమార్, ఇతర సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సూరారం గ్రామంలో విజ్ఞాన్ విద్యాలయం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు.**



**ఎల్కతుర్తి ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శుక్రవారం రోజున శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల రూపంలో సాంప్రదాయ ఉట్టిపడే విధంగా వేషధారణ వేసి నృత్యాలు చేశారు నృత్యాలు చూసి గ్రామస్తులు విద్యార్థులను మెచ్చుకున్నారు అనంతరం శ్రీకృష్ణులు గోపికల రూపంలో చిన్నారులు ఉట్టిని కొట్టి కార్యక్రమంలో పాల్గొని అందరిని అలరించారు. విద్యార్థినీ విద్యార్థులు చూసిన తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు విజ్ఞాన్ విద్యాలయంలో చదువుతోపాటు క్రీడలు యోగ వంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు మంచి చదువును అందిస్తున్నారు అన్ని ఆక్టివిటీ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, కరస్పాండెంట్ సుధీర్.గీతాశ్రీ. ఉపాధ్యాయులు స్టాఫ్ షెహనాజ్,రాణి,శ్వేత,అసిఫా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఉన్నందున వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సమాచారం

**ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి.**



**ఎల్కతుర్తి ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు దూపదీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరము భాద్రపద శుద్ధ చతుర్థి వినాయక నవరాత్రి ఉత్సవాల గురించి మాట్లాడుతూ ఈ సంవత్సరము తేదీ 27%-8-% 2025 బుధవారం రోజున భాద్రపద శుద్ధ చవితి వినాయక నవరాత్రి ఉత్సవముల ప్రతిష్టపూజ చేయుటకు శుభప్రదంగా ఉందని భక్తులందరూ ఉదయము 4: 30 నిమిషాల నుండి మంటపాలలో ఉత్సవ గణపతి ప్రతిష్ట చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరము తేదీ 7%-9-%2025 ఆదివారం రాత్రి 9: 56 గం,, ని,, నుండి చంద్రగ్రహణం వస్తున్నది కావున 11,13,21 రోజులు వినాయక నవరాత్రి ఉత్సవములు నిర్వహించుకోవడం శాస్త్ర సమ్మతం కానందున భక్తులందరూ నవరాత్రులు అనగా తొమ్మిది రోజులు వినాయక ఉత్సవములు చేసి ఉద్వాసన జరిపి గ్రామ పర్యటన ద్వారా సర్వేజనా సుఖినోభవంతు లోకా సమస్త సన్మంగళాని భవంతు అను విఘ్నేశ్వర స్వామి అనుగ్రహంతో నిమజ్జనం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## బీఆర్ఎస్ పాలనలో యూరియా కొరకు రైతులను బలిగొన్న విషయం మరిచారా

**-పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి**




**హసన్‌పర్తి, ఆగస్టు-23(ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతుల వద్దకు వచ్చి తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడారని హసన్‌పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి మండిపడ్డారు.గతంలో “వరి వేస్తే ఉరి” అన్న ఎర్రబెల్లి, ఇప్పుడు రైతుల వద్దకు వచ్చి రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంలో ఒత్తిడి తీసుకువచ్చి అదనంగా యూరియా సరఫరా చేయిస్తున్నారని, ప్రతి రైతుకూ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఉత్తర భారతదేశానికి పూర్తి స్థాయిలో యూరియా సరఫరా చేసి, తెలంగాణకు తగ్గించడం కేంద్ర బీజేపీ కుట్ర అని ఆయన ఆరోపించారు. కావాలనే రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించి ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేయాలని చూస్తున్నారని అన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో రైతులు యూరియా కోసం క్యూలైన్లో నిలబడి ప్రాణాలు కోల్పోయిన దారుణాన్ని గుర్తు చేశారు. రామగుండం యూరియా ఫ్యాక్టరీ మూసివేయడం వల్లే ఈ సమస్య మరింత పెరిగిందని ఉదయ్ రెడ్డి విమర్శించారు.ఈ సమావేశంలో పలు పిఎసిఎస్ చైర్మన్లు, రైతు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రత్నగిరి లక్ష్మీనరసింహస్వామి జాతర

**ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయిన యువత.**

**ప్రభుత్వ ఆసుపత్రి డా.,రుబీనా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.**

**ఎల్కతుర్తి మండలం సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో రత్నగిరి జాతరకు బందోబస్తు.**



**ఎల్కతుర్తి ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో రత్నగిరి జాతరకు బందోబస్తు చేసిన పోలీసుల సేవకు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరిలో గుట్టపై కొలువుదీరిన లక్ష్మీ నరసింహ స్వామి జాతర కన్నుల పండుగగా జరిగింది అని గుట్ట కింద ఉన్న ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుట్టపైకి ఎక్కి గుహలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ఇంధారం శ్రీనివాస శర్మ భక్తులకు గోత్రనామార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. జాతర నిర్వాహకులు గుట్టపైకి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ దారి సక్రమంగా లేకపోవడంతో భక్తులు గోవింద నామస్మరణతో పైకి ఎక్కారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గుట్టపై కొన భాగానికి వెళ్లి శిఖరం వద్ద దీపంలో నూనె పోశారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరిన కోర్కెలు నెరవేర్చాలని దీపములో నూనె పోశారు. గుట్టపై నుండి చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి రమణీయత, అహ్లాదకర వాతావరణం కనిపించడంతో భక్తులు ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయారు యువత ప్రకృతి అందాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు జాతరలో వంగర ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ప్రభుత్వ వైద్యాధికారిని రుబీనా రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు భక్తుల సౌకర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ వంగర ముల్కనూర్ ఎస్సైలు దివ్య, రాజు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులకు పోలీసులు చేస్తున్న సేవల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



# కన్నుల పండుగగా రత్నగిరి లక్ష్మీనరసింహస్వామి జాతర.

**స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్**

**ఎల్కతుర్తి ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి లక్ష్మీనరసింహస్వామి గురించి మాట్లాడుతూ రత్నగిరిలో గుట్టపై కొలువుదీరిన లక్ష్మీ నరసింహ స్వామి కోరిన కోర్కెలు తీర్చే కొండంత దైవం అని స్వామి జాతర కన్నుల పండుగగా జరిగింది అని ముందుగా గుట్ట కింద ఉన్న ఆలయంలో దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులతో గుట్టపైకి ఎక్కి గుహలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నామని స్వామివారి సన్నిధిలో ఇందారం శ్రీనివాస శర్మ గోత్రనామార్చనతో పాటు ప్రత్యేక



పూజలు చేశారుఅని జాతర నిర్వాహకులు గుట్టపైకి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ కొంత ఇబ్బంది కలిగిన గోవింద నామస్మరణతో పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకునీ భక్తులకు ప్రసాదము అందించి అనంతరం గుట్టపై కొన భాగానికి వెళ్లి శిఖరం వద్ద దీపంలో నూనె పోసి తమ కష్టాలు తొలగిపోవాలని కోరిన కోర్కెలు నెరవేర్చాలని వేడుకున్నామని గుట్టపై నుండి చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి రమణీయత, అహల్లాదకర వాతావరణం కనిపించడంతో భక్తులు ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయారు యువత ప్రకృతి అందాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు భక్తుల సౌకర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు అని స్వామివారి చలన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నామని హింగే భాస్కర్ తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు: బీజేపి మండల అధ్యక్షుడు... జోగి దిలీప్ ఉపాధ్యక్షుడు జోగి వీరాంజనేయులు

**డోర్నకల్ ఆగస్టు23 (ప్రజా జ్యోతి)...** సీరోల్ మండలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటామని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు జోగిదిలీప్, మండల ఉపాధ్యక్షుడుజోగి ఆంజనేయులు, అన్నారు. స్థానిక సమస్యలపై వారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నస్థానిక నాయకులు మండల అభివృద్ధికోసం ఇచ్చిన హామీలను ఎండగట్టాడు.రైతులకు అందాల్సిన యూరియా గత నిల్వల లెక్కలు చెప్పకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపుతూఇక్కడ యూరియా కొరత లేదనడం షోచనీయమని అన్నాడు. కేంద్ర ప్రభుత్వం పంపించిన యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లో అమ్ముకొని రాష్ట్రంలోరైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.ప్రధాని మోడీ అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.స్థానిక సమస్యలపై సాధన చేయాలనీ సీరోల్



ఎమ్మార్వో మేడంకు కిబిజెపి నాయకుల ఆధ్యర్యంలో వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు నంజ్యాల అశోక్, కార్యదర్శి వీరన్న ,బూత్ అధ్యక్షుడు జోగి రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు వెంకటనర్సమ్మ,సామల శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలకు చిక్కిన సీఐ భూక్య రాజేష్ కుమార్, కానిస్టేబుల్ రవి



**డోర్నకల్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** స్థానిక డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో సీఐగా విధులు నిర్వర్తిస్తున్న భూక్య రాజేష్ కుమార్ ను శనివారం సాయంత్రం ఏసీబీ అధికారులుకు అడ్డంగా దొరికిపోయారు. సీఐ రాజేష్ కుమార్ ఇంటిలోనే బెల్లం దుకాణ దారుడినుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా సీఐతోపాటు ఆయన గన్ మెన్ రవిని కూడా రెడ్ హాండెడ్ గా అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన భూక్యా సురేష్ అక్రమంగా బెల్లం విక్రయాలు చేస్తున్నాడంటూ సీఐ బెదిరింపులకు పాల్పడడంతోపాటు రూ.50 వేలు ఇస్తేనే నిన్ను వదిలిపెడతానంటూ హెచ్చరించారు. లేకుంటే నువ్వు వ్యాపారం ఎలా చెస్తావో చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. నువ్వు వ్యాపారం చేసుకోవాలంటే నేను అడిగినంత ఇచ్చుకోవాలని సూచించారు. దీంతో సదరు వ్యాపారి ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచనల మేరకు రూ.30 వేలు ఇవ్వనున్నట్లు సదరు వ్యాపారి తెలియజేశారు. నేరుగా సీఐ ఇంటికి చేరుకొని రూ.30 వేలు అందజేయగా ఏసీబీ అధికారులు రెడ్ హాండెడ్ గా సీఐతోపాటు ఆయన గన్ మెన్ రవిని అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ వరంగల్ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సీఐ ఇంటిలో సోదాలు నిర్వహించారు. రూ.30 వేలతోపాటు ఎలాంటి లెక్కలు లేకుండా నిలువ ఉన్న రూ.1.50వేలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సాంబయ్య వెల్లడించారు. వీరిని స్థానిక పోలీసులకు అప్పగిస్తున్నట్టు తెలిపారు..

# ఎన్ఎస్ఆర్ డైరీ లో తనిఖీలు

**యూరియా నిలువలు ఆరోపణలో అధికారుల దాడులు**

**దామెర, ఆగష్టు 23 (ప్రజాజ్యోతి):** ఎన్ఎస్ఆర్ డైరీ లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. శనివారం దుర్గంపేట శివారు దామర మండలంలో ఉన్నటువంటి ఎన్ఎస్ఆర్ డైరీ యందు జిఎం ఇండస్ట్రీస్ నవీన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్ బృందం తనిఖీ నిర్వహించడం జరిగింది.



పాల ఉత్పత్తిలో వ్యవసాయ అవసరాల నిమిత్తం రైతులకు సరఫరా చేస్తున్న యూరియాను వివిధ పరిశ్రమలలో వాడే అవకాశాన్ని పరిశీలించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. వీరి తనిఖీల్లో ఎలాంటి వ్యవసాయ యూరియాను వాడటం లేదని గుర్తించడం జరిగిందని తెలిపారు. పలు ఆరోపణల ధ్రష్ట్యా దాడులు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు.

# గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో పోలీసుల శాంతి సమావేశం



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :** త్వరలో గణేష్ నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో ఎస్సై చింత రాజు ఉత్సవాల శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఎస్సై చింత రాజు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా శాంతి యుతంగా నిర్వహించుకోవాలని సూచనలు చేశారు. డిజె బాక్స్ లకు అనుమతి లేదని, మద్యం సేవించి ఉత్సవాలకు దగ్గరికి వెళ్లొద్దని, సబ్ స్టేషన్ నుండి పర్మిషన్ తీసుకొని విద్యుత్ ను వాడుకోవాలని, కరెంట్ తీగల కింద, రోడ్డు మీద గణపతుల షడ్డు వేయరాదని, రాత్రి పది గంటల వరకు మాత్రమే పూజలు నిర్వహించుకోవాలని, యూత్, అసోసియేషన్ ల ఆర్గనైజర్ లు, సభ్యులు పోలీస్ పోర్టల్ సూచనల మేరకు ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

# బోనస్ కోసం రైతుల ఆందోళన

**నెక్కొండ మండలం సూరిపల్లిలో వరి రైతులకు అందని బోనస్‌బీ అధికారులపై రైతుల ఆగ్రహం**

**నెక్కొండ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం, సూరిపల్లి గ్రామ సహకార సంఘంలో వరి ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం నుంచి రావలసిన రూ. 500 బోనస్ ఇంతవరకు అందకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. “సన్న ధాన్యం అమ్మితే ప్రభుత్వం నుంచి బోనస్ డబ్బులు వస్తాయని ఆశించాం, కానీ ఒక్క రైతుకు కూడా ఇప్పటివరకు బోనస్ అందలేదు. ఈ విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం” అని రైతులు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి, బోనస్ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత ఉందని రైతులు డిమాండ్ చేశారు. ఒకవేళ తమ సమస్యకు పరిష్కారం లభించకపోతే, రైతులందరం కలిసి ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని హెచ్చరించారు. రైతుల కష్టానికి తగ్గ ఫలితం దక్కేలా ప్రభుత్వం, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తమ సమస్య పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

## గణపతి నిర్వాహకులు పోలీసుల సూచనలను పాటించాలి

**శాయంపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై పరమేశ్వర్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. డీజే పర్మిషన్ లేదని అన్నారు. అదేవిధంగా కరెంటు కోసం విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకోవాలన్నారు. మైకుల సౌండ్ లెవెల్ తగ్గించుకోవాలని అన్నారు. పాయింట్ బుక్కు ఏర్పాటు చేసుకొని మండప నిర్వాహకుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు అందులో చేర్చాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.



## ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

**జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ఆసక్తి గల నిరుద్యోగులు**

**ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి**

**టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-23:-** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టాం కామ్) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగ సముద్రపు కాల్వకు మరమ్మత్తులు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** రైతులే శ్రమదానం చేసి పూడ్చివేతస్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పూర్తి ఖర్చులు భరిస్తామని హామీఎగువ మానేరు పొంగిపొర్లుతున్న తరుణంలో సింగ సముద్రానికి మత్తడి నీళ్లు చేరే కాల్వ దెబ్బతినడంతో, రైతులే స్వయంగా శనివారం శ్రమదానానికి దిగారు. అధికారులు ఎస్కవేటర్ పంపిస్తామని హామీ ఇచ్చినా, అమలు చేయకపోవడంతో రైతులు పూడికతీత పనులు ప్రారంభించారు.ఈ విషయాన్ని బీఆర్ఎస్ యువనేత ఇల్లెందుల శ్రీనివాసరెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన కాల్వ శుభ్రత, పూడిక తొలగింపు, పొదల తొలగింపుకు అయ్యే మొత్తం ఖర్చు పార్టీ పక్షాన భరిస్తామని హామీ ఇచ్చారు.ఇక శనివారం రైతులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కలిసి 500 మట్టి బస్తాలను కాల్వ మత్తడిపై వేసి వృథా నీటిని సింగ సముద్ర చెరువుకు మళ్లించారు. తూమును మూసివేసి రెండు రోజుల్లో పూర్తి స్థాయి మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు, స్థానికులు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శాయంపేట మండల సమస్యలపై వినతి పత్రం




**శాయంపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి :** శాయంపేట మండల సమస్యలపై బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి ఆత్మకూరు కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గతంలో కొత్త రోడ్డు నిర్మాణంనాటికై రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాలువలను చెడగొట్టి ఇప్పటి వరకు డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో వ్యాధులు ప్రబలిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వెంటనే నిర్మాణం చేపట్టాలని అన్నారు.గత ప్రభుత్వం ధరణి ద్వారా పరిష్కారం చేయలేని భూ సమస్యలను కొత్తగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాలలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విడ్డూరమని అన్నారు. గ్రామాలలో కోతులు కుక్కలు ద్వారా బడికి వెళ్లే విద్యార్థులపై వృద్ధులపై యువకులపై దాడి చేసి ఎంతోమందిని గాయపరుస్తున్నాయని కోతులను కుక్కలను జంతు సంరక్షణశాలకు పంపియాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి 20 నెలలు దాటినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలతోనే కాలాన్ని వెల్లదీస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూపజిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బత్తుల రవి, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్, మండల కోశాధికారి కుక్కల మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్, భూత్ అధ్యక్షులు కదారి చంద్రమౌళి, పైడిమల్ల సుధాకర్, మంద మధు, కన్నెబోయిన రమేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి

**మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి**

**గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), ఆగస్టు 23:** రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంత రాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24లె7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలం ప్రోత్సహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండాఉండేలాగా ముందుగానే చూసుకోవాలి.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి గారు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.